# మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉగాది ఉత్సవం.



భట్టిప్రోలు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: స్వామి వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం భరతమాత ముద్దుబిడ్డల మినీ ట్యాంక్ బండ్ వద్ద అంగరంగ వైభవంగా ఉగాది ఉత్సవం జరిగింది. షడ్రుసులతో ఉగాది పచ్చడిని అందించారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు, రావూరి సత్యనారాయణమూర్తి, చన్నా వేంకట ఉమామహేశ్వరరావు, రామనాథంరామకృష్ణ, కొర్నిపాటి చిదంబరరావు, చలమయ్య సిద్ధాంతి, దివి శేషబాబులు పూజా కార్యక్రమం నిర్వహించి భరతమాత ముద్దుబిడ్డల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఉగాది సందర్భంగా శేష బాబు, ముద్దలీలా మోహన్ రావు, చందలూరి రామకోటేశ్వరావుల విశిష్ట సేవలను గుర్తించి శాలువాతో పుష్పమాలతో సత్కరించి ఉగాది ఖ్యాతిని విశేషతను తెలుగుజాతిఉగాది ని జరుపుకోవాలసిన ఆవశ్యకతను తెలియజేశారు. ఈ ఉగాది సంబరాలలో పంచాయతీ గ్రామ ఉపసర్పంచ్ బూర్లే రాంప్రసాద్, శివ ప్రసాద్, పొన్నపల్లి సత్యనారాయణ, తమ్మన రమేష్ బాబు, చీదెళ్ల రాజేష్, ఆర్ఎస్ఎస్ రవి, రిటైర్డ్ మాస్టర్ సాంబశివరావు, కోట నాగరాజు, కుందేటి కోట్లు, ఆకురాతి హనుమంతరావు, సారధి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దండి పార్వతి అమ్మవారి గ్రామోత్సవం.



భట్టిప్రోలు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: ఉగాది పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన పట్టిప్రోలు లో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ దండి పార్వతి అమ్మవారి బ్రహ్మోత్సవం గురువారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. శ్రీ దండి పార్వతి అమ్మవారి సేవా గౌరవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా అమ్మవారిని గ్రామంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. అదేవిధంగా మధ్యాహ్నం మూడు గంటలకు అమ్మవారు కోవెల వద్ద నుండి తప్పెట్లు మేళతాళాలతో బయలుదేరి పురవీధులలో ఉత్సవాలు నిర్వహించారు. గ్రామోత్సవం అనంతరం శుక్రవారం ఉదయం అమ్మవారు కోవెలకు చేరుతుంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి టెంకాయలు, పూలు పండ్లు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులుఆరేపల్లి సుబ్బారావు, యార్లగడ్డపాండురంగారావు, ఆరెపల్లి శంకర్రావు, వేగినేని శ్రీనివాసరావు, ఆరేపల్లి వెంకటేశ్వరావు, ఆరెపల్లి బాబురావు, కారంకి నాగరాజు, ఏమి నాగరాజు, కొప్పుల నారాయణ, పాగోలు భార్గవ, ఆరేపల్లి సాయి, ఆరేపల్లి అంకారావు, తదితరులు గౌడ సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఆనందబాబు.





భట్టిప్రోలు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: ముఖ్యమంత్రి సహాయ నిధినుండి భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన దారం అన్వేష్, భట్టిప్రోలు మండలం, ఆళ్లమూడి గ్రామానికి చెందిన కనపర్తి నాగమణి అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లులను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో దారం అన్వేష్ కు రూ 1,33,430 లు కనపర్తి నాగమణి కి రూ 71,285 లు. మొత్తం రూ 2,04,715 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో గురువారం మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు అందించారు.

## పదోన్నతి పొందిన డిఎస్పిని కలిసిన -ఇక్కుర్తి శ్రీనివాసరావు.



భట్టిప్రోలు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా సీఐ లనుండి డి.ఎస్.పి లుగా పదోన్నతి పొందిన వారిలో నరసింహారావు ఉండటం అభినందనీయమని బాపట్ల జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ డి.ఎస్.పి గా ప్రమోషన్ వచ్చిన నరసింహారావు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించానన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ పదోన్నతి పొందటం ఒక నిజాయితీ కలిగిన అదికారికి దక్కిన గౌరవంగా భావిం చాలన్నారు. ఆయన గతంలో చుందూరు, తెనాలి ల లో సి ఐ గా పని చేసినపుడు క్రైమ్ పూర్తిగా రూపు మాపడంలో కీలక పాత్ర పోషించారన్నారు. నీతినిజాయితీకి మారు పేరుగా, నిలబడ్డారని, ఇలాంటి అదికారులు సమాజానికి చాలా అవసరమని, కూటమి ప్రభుత్వం ఇలాంటి అదికారులను గుర్తించి ఉన్నత పదవులతోపాటు సరైన కీలక బాధ్యతలు అప్ప గిస్తుందని గుర్తు చేశారు. రాబోవు రోజులలో నరసింహారావు మరిన్ని ఉన్నతపదవులతో పాటు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వస్తారని ఇక్కుర్తి శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం జేశారు.

# కోవూరులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న అర్జున్ రెడ్డి






కొడవలూరు . పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం కొడవలూరు పంచాయతీలోని మసీదు వీధి నందు జామియా మసీదు నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కోవూరు శాసనసభ సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కుమారుడు టిడిపి యువ నాయకులు డాక్టర్ అర్జున్ రెడ్డి రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన పవిత్ర ఇఫ్తార్ విందులో కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయుకులు జనసేన నాయకులు అభిమానులు గ్రామ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.516 లక్షలు విరాళంగా అందజేసిన శిల్పారామం చైర్మన్ మంజులారెడ్డి...

రెంటచింతల పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: మండలంలోని రెంటాల గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి భీమేశ్వర స్వామి ఆలయాల పునర్నిర్మాణానికి శిల్పారామం చైర్మన్ చేర్రెడ్డి మంజులారెడ్డి కోటిరెడ్డి ఉగాది పండుగను పురస్కరించుకుని రూ. 5.16 లక్షల నగదును విరాళంగా అందచేసినట్లు ఎండోమెంట్ ఈవో గాదే రామిరెడ్డి చెప్పారు. గ్రామస్తులు ఇప్పటి వరకు రూ. 70 లక్షలు విరాళంగా అందచేశారన్నారు. ఈ ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక గౌరవతో సీఎం చంద్రబాబునాయుడు రూ. 1.46 కోట్లు మంజూరు చేశారన్నారు. మరో రూ. 4 లక్షల విరాళాలు వస్తే రూ. 2 కోట్ల 20 లక్షలతో పనులు ప్రారంబించనున్నట్లు ఈవో చెప్పారు.

## మండల దివ్యాంగుల సంఘ అధ్యక్షులు మన్నెం శ్రీనివాసరావు సీఎం చంద్రబాబుకు జీవింతాంతం రుణపడిఉంటాం...



రెంటచింతల పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: దివ్యాంగుల డిమాండ్లలో ప్రధానమైన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని మండల దివ్యాంగ సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాసరావు ఆన్నారు. గురువారం పాలువాయిజంక్షన్లో విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 19 సంవత్సరాల ఉద్యమ ఫలితంగా కూటమి ప్రభుత్వం ఉగాదికి కానుకగా ఉచిత బస్సు ప్రయాణం ఈ నెల 18న కల్పించడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు తోనే దివ్యాంగులకు గుర్తింపు లభించిందనే దానికి దివ్యాంగశక్తి పథకమే తార్కాణమన్నారు, ఆరోగ్య పనులు నిమిత్తం ఆసుపత్రులకు వెళ్లే వారికి ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. మండలంలో 771 మంది దివ్యాం గులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 40 శాతం కంటే ఎక్కువ ఉన్న దివ్యాంగులందరూ సదరన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రెండు ఫోటోలతో మాచర్ల ఆర్టీసీ అధికారులను సంప్రదిస్తే రెండు సంవత్సరాలకు ఉచిత బస్ పాస్ ఇస్తారన్నారు.

## శిల్పారామం క్యాలెండర్ని ఆవిష్కరిస్తున్నసీఎం చంద్రబాబు హస్తకళలను ఆదరిద్దాం కళాకారులను ప్రోత్సహిద్దాం... సీఎం చంద్రబాబునాయుడు



రెంటచింతల పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: హస్తకళలను ఆదరిద్దాం. కళాకారులను ప్రోత్సహిద్దాం అనేది కేవలం ఒక నినాదం మాత్ర మే కాదని అది మన సంస్కృతిని కాపాడుకునే ఒక భాధ్యతని రెండు తెలుగు రాష్ట్రాలకు ఎంతో అద్భుతమైన హస్తకళల చరిత్ర ఉందని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. మండలంలోని రెంటాల గ్రామానికి చెందిన రాష్ట్ర శిల్పారామం చైర్మన్ చేర్రెడ్డి మంజులా రెడ్డి నేతృత్వంలో ఉగాది పండుగను పురస్కరించుకుని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శిల్పారామం క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ హస్తకళల ఉత్పతు లు చాలా వరకు సహజమైన ఉత్పత్తులతో తయారవుతాయని ఇవి ప్లాస్టిక్ కంటే ఎంతో మేలు చేస్తాయని ఒక హస్త కళా వస్తువు. ఉంటే అది ఒక కళాకారుడి కుటుంబానికి ఆసరగా నిలుస్తుందన్నారు. యంత్రాలతో చేసే వస్తువుల వల్ల అంతరించిపోతున్న పురాతన కళలను మనం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీఎం చెప్పారు. చేతితో చేసే వస్తువులు మన ఇంటికి ఒక కొత్త ఆందాన్ని హుందాతనాన్ని ఇస్తాయని సీఎం పేర్కొన్నారు. గత 16నెలల నుంచి శిల్పారామం చైర్మన్ గా తాను చేపట్టిన అభివృద్ధిని వివరించారు.

## జాతీయ బధిర పోటీలకు ఇద్దరు ఎంపిక



విజయనగరం . పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: జాతీయ బధిర ఉప జూనియర్ క్రీడా ఛాంపియన్షిప్ పోటీలు ఈనెల 21 నుండి 23వరకు పంజాబ్ రాష్ట్రంలోని చంఢగీఢ్లో జరగనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్కు విజయనగరానికి చెందిన యువ క్రీడాకారులు దాసరి రామ్ చరణ్, దాసరి దిలీప్ కుమార్ ఎంపికయ్యారు. వీరిద్దరూ విజయనగరంలోని డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో గుంట్రోతు శ్రీనివాసరావు వద్ద శిక్షణ పొందుతున్నారు. చండీగఢ్లో జరుగుతున్న ఈ పోటీల్లో అండర్-16విభాగంలో సింగిల్స్, డబుల్స్ కేటగిరీలలో పాల్గొననున్నారు.

# వైభవంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు





,గుంటూరు, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: జిల్లా స్థాయి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు శాస్త్రోక్తంగావైభవంగా నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ కాంపౌండ్ రెవెన్యూ కళ్యాణ మండపంలోఉగాది ఉత్సవాలు నిర్వహించారు. వేడుకలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ను మంగళ వాయిద్యాలతో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలోప్రతి ఇంటిలో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ఉండేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగాహెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజంకు నూతన సంవత్సరంలో జిల్లాలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా సంకల్పం తీసుకోవాలన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జడ్పీ సీఈవో వి జ్యోతి బసు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్. గ్రంధి మాధవి, ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు వారి తొలి పండుగ ఉగాది అందరి జీవితాలలో సంతోషాలు నింపాలి అని శుభాకాంక్షలు తెలిపారు. ఎదుగుదలకు అవరోధంగా ఉన్న అలవాట్లను వదులుకోవాటమే పరాభవ నామ సంవత్సర అర్థం అని వివరించారు. ఉగాది పచ్చడిలోని రుచులు జీవితంలోనిఅన్ని పరిస్థితులను సమానంగా స్వీకరించాలని తెలియచేస్తుందన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలను అందించి జిల్లా, రాష్ట్ర, దేశ అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

శ్రీ పరాభవ నామ సంవత్సరంలోరాశుల ఫలాలు బ్రహ్మశ్రీ గౌరీ పెద్ది మురళీ పంచాంగం శ్రావణం ద్వారా తెలిపారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

టీటీడీ వేద పండితులు లంకా నాగేశ్వర అవధాని, వైఖానస ఆగమ ముఖ్య ఆచార్య అళహరి రవికుమార్, ములుకుదురు చెన్న కేశవస్వామి దేవాలయం అర్చకులు నారాయణం కేశవ మూర్తి, దొండపాడు శ్రీ రాజ మల్లేశ్వరి దేవస్థానం అర్చకులు యనమదల హనుమంతరావులను పట్టు శాలువా నూతన వస్త్రాలు, ప్రసంశ పత్రం, 10,116 పారితోషికంతో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఘనంగా సత్కరించారు. సాహితి వేత్తలు, కవులు, కవయిత్రిలు పింగళి భాగ్యలక్ష్మి, చుండూరి శేషమాంబ, సంబరాజు రమణి, అస్మతున్నీస, లంకా మాధవి, బాసరాజు శంకర్రాజు, రాయల సుబ్బారావు, ఆవుల తిరుమలేష్, పి శివ పార్వతి కొమ్మడి శివశంకర ప్రసాద్, డా. రావెళ్ళ శ్రీనివాసరావు, చెట్టి వెంకట రమణ, చెరుకూరి వెంకట సాయి రమేష్, ఎస్ ఎంఎం ఖుద్దూస్ లను పట్టు శాలువ, మెమోంటో, సర్టిఫికెట్ తో ఉగాది పురస్కారాలతో సత్కరించారు తొలుత ఉగాది విశిష్టత, వైభవాన్నితెలియజేసేలా సభలో చిన్నారులు, యువతులుసాంప్రదాయ గీతాల ఆలపాన, నృత్యాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమ్య, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ , తహశీల్దార్ సుభాని, స్టెప్ మేనేజర్ రాధిక, దేవాదాయ , మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కోడిపందాల పై దాడులు



గోకవరం పెన్ పవర్ ప్రతినిధి మార్చి 19: 10 మంది పందెం రాయుళ్ల అరెస్ట్ 5 కోళ్లు, రూ. 1820/- నగదు స్వాధీనం గోకవరం మండలం సూదికొండ గ్రామ శివారు చెరువు వద్ద కోడిపందాలు ఆడుతున్నారు అనే సమాచారంతో ఎస్సై వి. ఎన్.వి. పవన్ కుమార్ ఆదేశాలతో వుమెన్ ఎస్సై బి. నాగమణి ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బందితో కలిసి దాడి చేసి 10 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5 కోడి పుంజులు, రూ. 1820/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో జూదం, పందెలపై ప్రత్యేక దృష్టి సారించారని, వీటిని అరికట్టేందుకు విస్తృత దాడులు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా హెచ్చరించారు.

